ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రోమ్‌లో ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనితో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు.
2. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి, సమాజాన్ని ప్రగతి శిఖరాలకు తీసుకెళ్లడానికి, ఐఏఎస్ అధికారులు కృషి చేయాల్సి ఉంటుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
3. పరీక్షా విధానంలో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న ఛానెళ్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆదేశించారు.
4. ఎబోలా వ్యాధి వ్యాప్తిని అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి అని WHO ప్రకటించింది.

--------------------------------

**NEW PM ITALY VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రోమ్‌లో ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనితో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, రక్షణ, స్వచ్ఛమైన ఇంధనం, కీలక వ్యూహాత్మక భాగస్వామ్యాలలో సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. ఇరువురు నేతలు పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై కూడా చర్చించారు. అలాగే ఆర్థిక సహకారం, ప్రజల మధ్య సంబంధాల విస్తరణకు ప్రాధాన్యతనిచ్చారు.

ప్రతినిధి స్థాయి చర్చల అనంతరం ఇరు దేశాల నేతలు సంయుక్తంగా విలేకరుల సమావేశంలో ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్-ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలను 'ప్రత్యేక వ్యూహాత్మక

భాగస్వామ్యం' గా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించినట్లు ప్రధానమంత్రి మోదీ ప్రకటించారు. భారత్-ఇటలీ సంయుక్త వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక 2025-2029 ద్వైపాక్షిక సంబంధాలకు ఆచరణాత్మక, భవిష్యత్ ప్రణాళికతో కూడిన ఒక పటిష్టమైన చట్రాన్ని అందిస్తుందని చెప్పారు. భారత్-ఇటలీ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని మోదీ తెలిపారు. ఇరు దేశాలు షిప్పింగ్, ఓడరేవుల ఆధునీకరణ, లాజిస్టిక్స్, బ్లూ ఎకానమీ పై కలిసి పనిచేస్తాయని చెప్పారు.

**S/B – PM MODI**

భారత్, ఇటలీ తమ సంబంధాలను 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుకుంటున్నాయని ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని తెలిపారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఇప్పుడు వాటి పూర్తి సామర్థ్యాన్ని చాటుకునే స్థాయికి చేరుకున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. రెండు దేశాల మధ్య ఉన్న స్నేహం, పరస్పర గౌరవం నమ్మకంపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. భారత్-ఇటలీ సంబంధాలను బలోపేతం చేయడంపై ఇరు పక్షాలు విస్తృతంగా చర్చించాయని ఆమె తెలిపారు.

**NSD**

------------------------------

**PREZ- IAS OFFICER**

వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి, సమాజాన్ని ప్రగతి శిఖరాలకు తీసుకెళ్లడానికి, అధికారులు కృషి చేయాల్సి ఉంటుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో 2024 బ్యాచ్‌కు చెందిన IAS అధికారుల బృందం తనను కలిసిన సందర్భంగా మాట్లాడుతూ ముర్ము..... ఈ యువ అధికారులకు వివిధ రంగాలలో పనిచేసేందుకు, ప్రత్యేక రంగాలలోని నిపుణుల బృందాలకు నాయకత్వం వహించేందుకు ఒక అద్భుతమైన అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. నిర్ణయం తీసుకోకుండా వెనకడుగు వేయడం నైతికత అనిపించుకోదని, ప్రజా ప్రయోజనాలకు, నిబంధనలకు అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకోవడమే - నిజమైన నైతికత సారాంశమని రాష్ట్రపతి అన్నారు.

**NSD**

------------------------------

**RAJNATH- LEE YONG-CHUL**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు సియోల్‌లో దక్షిణ కొరియా మంత్రి లీ యాంగ్-చుల్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉమ్మడి అభివృద్ధి, ఉత్పత్తి, ఎగుమతుల కోసం నూతన మార్గాలు అన్వేషించేందుకు ఇరుపక్షాలు తమ పరస్పర సహకారం అందించుకోవడానికి అంగీకరించాయని మంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. రెండు దేశాల ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌లను అనుసంధానించడానికి ఉద్దేశించిన 'KIND-X' పూర్తి సామర్థ్యాన్ని వినియోగించేలా ఒక కార్యాచరణ ప్రణాళిక పై కూడా చర్చించినట్లు మంత్రి చెప్పారు.

**NSD**

-------------------------------

**EVE ONOE - JPC GUJARAT**

గుజరాత్ ప్రభుత్వం 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' బిల్లుకు మద్దతు ఇస్తోంది. గాంధీనగర్‌లో ఈరోజు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధి బృందంతో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' సంయుక్త పార్లమెంటరీ కమిటీ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘ్వీ మాట్లాడుతూ.. ఒకే దేశం - ఒకే ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, గుజరాత్ ప్రభుత్వం - కమిటీ ముందు ఒక వివరణాత్మక నివేదికను కూడా సమర్పించిందని తెలిపారు.

**NSD**

-------------------------------

**PRADHAN-NEET SECURITY**

రాబోయే నీట్-యుజి పునఃపరీక్షను పారదర్శకంగా నిర్వహించడానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, అప్రమత్తత అవసరమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ, ఇంటెలిజెన్స్ సంస్థలతో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంగా ప్రధాన్ ఈ విషయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో, అనామక ఆన్‌లైన్ గ్రూపుల ద్వారా పోటీ పరీక్షలకు సంబంధించి పెరుగుతున్న తప్పుడు సమాచారం వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తమైంది.

ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన ప్రధాన్.. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న ఛానెళ్లను ముందస్తుగా గుర్తించడం, బ్లాక్ చేయడం తొలగించడంతో పాటు అటువంటి నెట్‌వర్క్‌లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు విద్యా మంత్రిత్వ శాఖ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, చట్టాన్ని అమలు చేసే సంస్థలతో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తూ తప్పుడు సమాచారాన్ని వేగంగా అరికట్టాలని, తద్వారా పరీక్షా విధానం సమగ్రతను కాపాడాలని మంత్రి చెప్పారు.

**NSD**

------------------------------

**REV WHO - EBOLA VIRUS**

కాంగో, ఉగాండా దేశాలలో ఎబోలా వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం జాతీయ, ప్రాంతీయ స్థాయిలలో ఎక్కువగా ఉందని, అయితే ప్రపంచ స్థాయిలో తక్కువగా ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఎబోలా విజృంభణను అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి అని WHO ప్రకటించింది. దీనిని అదుపు చేయడానికి సమన్వయంతో కూడిన ప్రతిస్పందన అవసరమని పేర్కొంది. కాంగోలోని ఉత్తర ప్రాంతాలైన ఇటూరి, నార్త్ కివులలో ఇప్పటివరకు 51 కేసులు, అలాగే ఉగాండాలో రెండు కేసులు నమోదైనట్లు WHO డైరెక్టర్ జనరల్ - టెడ్రోస్ తెలిపారు. దాదాపు 600 మంది అనుమానిత రోగులు, అనుమానాస్పద మరణాలు ఉన్నాయని ఆయన చెప్పారు. కాంగోలోని WHO బృంద నాయకుడు మాట్లాడుతూ.. ఈ వ్యాప్తి వల్ల ఇప్పటికే 134 మంది అనుమానాస్పదంగా మరణించారని, వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి సహాయక చర్యలను ముమ్మరం చేశారని తెలిపారు.

**NSD**

------------------------------

**GADKARI-HINDI COMMITTEE**

హిందీ అనేది కేవలం ఒక భాష మాత్రమే కాదని, దేశాన్ని ఏకం చేసే ఒక శక్తివంతమైన మాధ్యమంగా పనిచేస్తుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో మంత్రిత్వ శాఖకు చెందిన 'హిందీ సలహా కమిటీ' సమావేశానికి అధ్యక్షత వహిస్తూ.. మంత్రిత్వ శాఖకు సంబంధించిన దాదాపు అన్ని పనులను అందరికీ అందుబాటులో ఉండే, ఆచరణాత్మకమైన హిందీలో నిర్వహించేలా చూడటమే తమ ప్రయత్నమని తెలిపారు. సాంకేతికత, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగం పెరుగుతున్న కొద్దీ, హిందీ వాడకం కూడా వేగంగా విస్తరించడం అవసరమని గడ్కరీ చెప్పారు. హిందీని కష్టమైన భాషగా భావించకుండా, సామాన్య ప్రజలకు అర్థమయ్యే సరళమైన భాషలో ఉపయోగించాలని అన్నారు. దేశంలోని ఇతర భాషలను గౌరవిస్తూనే, హిందీని ఒక అనుసంధాన భాషగా ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని గడ్కరీ చెప్పారు.

**NSD**

-------------------------------

**REV. MORN. IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-------------------------------

**IMD- WEATHER**

ఢిల్లీ, పంజాబ్, హర్యానా  చండీగఢ్ ప్రాంతాలలో ఈరోజు తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. అలాగే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్  విదర్భ ప్రాంతాలలో రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తూ 'రెడ్ అలర్ట్' ప్రకటించింది. వచ్చే రెండు రోజుల పాటు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, బీహార్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, యానాం, మరఠ్వాడా  ఒడిశా రాష్ట్రాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

**NSD**

-------------------------------

**SANJIO EP-I 20.05.2026**

**NEW PM ITALY VISIT**

Prime Minister Narendra Modi held delegation-level talks with Italian Prime Minister Giorgia Meloni in Rome today, aiming to further strengthen India-Italy bilateral relations across key sectors. The meeting focused on boosting cooperation in trade, investment, technology, defence, clean energy, and strategic partnerships. Both leaders also discussed regional and global developments of mutual interest. The talks reflected the growing strategic partnership between India and Italy, with an emphasis on expanding economic collaboration and people-to-people ties.

**Following the delegation-level talks, both leaders delivered a joint press statement. Prime Minister Modi announced that India and Italy have decided to upgrade their bilateral relationship to a Special Strategic Partnership. He said the India-Italy Joint Strategic Action Plan 2025-2029 provides a practical and futuristic framework for bilateral ties. Mr Modi said both sides held extensive discussions on enhancing cooperation and are working on establishing an India-Italy Innovation Centre. He said the India-Italy Defence Industrial Roadmap has paved the way for co-development and co-production of military hardware. As maritime powers, he said, India and Italy will work together on shipping, port modernisation, logistics, and the blue economy.**

**Mr Modi said India and Italy have remained in constant contact regarding Ukraine, West Asia, and other global tensions. Reiterating India's position on international conflicts, he said all issues should be resolved through dialogue and diplomacy. Mr Modi also said both countries are united in viewing terrorism as a serious threat to humanity and noted that their joint efforts against terror financing have set an important global example. He added that responsible democracies must not only condemn terrorism but also take concrete steps to dismantle its financial networks.**

**Highlighting economic cooperation, Mr Modi said Italy is known globally for design and precision, while India is recognised as a powerhouse of scale, talent, and affordable innovation. He said both countries will move forward with the principle of "Design and Develop in India and Italy and Deliver for the World." He also noted that bilateral ties have gained new momentum,**

**direction, and confidence under the leadership of Prime Minister Giorgia Meloni.**

Italian Prime Minister Giorgia Meloni said India and Italy are elevating ties to a Special Strategic Partnership and added that bilateral relations are now capable of realising their fullest potential. She said the friendship between the two countries is based on respect and mutual trust. Ms Meloni stressed the importance of ensuring freedom of navigation in the Indo-Pacific region and said both sides deliberated extensively on strengthening India-Italy ties.

Mr Modi appreciated Italy's support for stronger India-Europe engagement and highlighted the importance of cooperation in emerging technologies, manufacturing, and sustainable development. The leaders reaffirmed their commitment to deepening diplomatic and economic relations while enhancing collaboration on global challenges and security issues.

**<<<>>> Bhupendra/PMO "X"/NET/CB/1722**

**GAURAV DP-I 20.05.2026**

**PREZ- IAS OFFICER**

President Droupadi Murmu today said that to achieve the goal of a 'Viksit Bharat' and take society to the pinnacle of progress, officers will often have to move forward by striving against the tide. She said this after a group of IAS officers from the 2024 batch called on her at Rashtrapati Bhavan today. The President said, the young officers will have the unique opportunity to work in diverse fields and head teams of experts in specialised areas. Ms Murmu said refraining from making a decision does not constitute morality. She emphasised that taking the right decisions in alignment with public interest and established order represents the true essence of morality.

**<><>ANKIT/ADITYA/1411 HRS**

**SANJIO EP-II 20.05.2026**

**REV WHO - EBOLA VIRUS**

The World Health Organisation (WHO) today said that the **risk of**

**spread of the Ebola virus in Congo and Uganda** is high at national and regional levels, but low at the global level. WHO has declared the Ebola outbreak a public health emergency of international concern, requiring a coordinated response. WHO Director-General Tedros Adhanom Ghebreyesus said So far 51 cases have been confirmed in Congo's northern provinces of Ituri and North Kivu, as well as two in Uganda. He added there are almost 600 suspected cases and suspected deaths. The risk assessment came as the leader of the WHO team in Congo said the outbreak, which has led to 134 suspected deaths, could last at least another two months as aid efforts intensified on to stem the spread.

**<><><> RUPESH/PTI/1742**

**SANJIO EP-I 20.05.2026**

**PRADHAN-NEET SECURITY**

Union Education Minister Dharmendra Pradhan has stressed on the need for heightened vigilance and foolproof security arrangements to ensure a safe, secure and fair conduct of the upcoming NEET-UG Re-Examination. Mr Pradhan said this while chairing a high-level review meeting with Central Security and Intelligence Agencies in New Delhi today. During the meeting, serious concerns were also raised over the growing spread of misinformation related to competitive examinations through anonymous online groups. Taking cognizance of the issue, Mr Pradhan directed a focused crackdown on such networks, including proactive identification, blocking and takedown of channels spreading fake information. The Minister emphasised that social media platforms must work in close coordination with the Ministry of Education, National Testing Agency and law enforcement agencies to curb misinformation swiftly and protect the integrity of the examination system.

**<><>SHIVANG/DIPENDRA/1726**

**SANJIO EP-I 20.05.2026**

**RAJNATH- LEE YONG-CHUL**

Defence Minister Rajnath Singh today met South Korean Minister for Defense Acquisition Program Administration, Lee Yong-chul in Seoul. In a social media post, Mr Singh said that during the meeting both sides agreed

to harness the symbiotic efforts to create avenues for Joint Development, Joint Production and Joint Exports. He added that the roadmap to unlock the potential of the ambitious KIND-X initiative to synergise the innovation ecosystems of two countries was also deliberated.

**<<<>>> SHIVANG/ANKIT/ 1623 HRS**

**SANJIO::LAXMI EP-I**
**20.05.2026**

**EVE ONOE - JPC GUJARAT**

The Gujarat government supports One Nation One Election bill. The Joint Parliamentary Committee on One Nation One Election held discussions with a delegation of various political parties in Gandhinagar on the second day today. During this, the state's Deputy Chief Minister Harsh Sanghvi said that the Gujarat government also presented a detailed presentation before committee explaining the benefits of One Nation One Election.

**Byte: Harsh Sanghvi, Deputy Chief Minister**

Meanwhile, political parties including the Congress opposed One Nation One Election and presented their responses before the committee.

**<>MAYUR SOLANKI/AHMEDABAD/MAIL/1734**

**SANJIO EP-1 20/05/2026**

**GADKARI-HINDI COMMITTEE**

Union Road, Transport and Highways Minister Nitin Gadkari today chaired a Hindi Advisory Committee meeting of the Ministry in New Delhi. In a social media post, Mr Gadkari said that Hindi is not merely a language as it serves as a powerful medium for uniting the nation. The Union Minister said that its endeavor is to ensure that the maximum work of the Ministry is conducted in simple, accessible, and practical Hindi. Mr Gadkari added that with the increasing utilization of technology and digital platforms, it is imperative that the usage of Hindi also expands rapidly. He said that Hindi should be employed in a simple language, one that truly belongs to the common people, rather than being perceived as a difficult

language. He informed that the Ministry is laying special emphasis on making available information on its official website, social media content, signage, notifications, and public interest in Hindi. Mr Gadkari underlined that it is a collective responsibility to promote Hindi as a link language, while respecting the other languages of the country. Union Minister of State Harsh Malhotra also attended the meeting.

**<><>ANAND/RISHU/1731**